

# మానవత్వం పరిమళించిన వేళ

— విన్నకోట సుశీలాదేవి

అంబులెన్సు సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ ముందు ఆగింది. దాన్ని చూడగానే హాస్పిటల్‌లో నుండి ఇద్దరు కుర్రాళ్లు పరుగెట్టుకు వచ్చారు. వ్యాను తలుపు తీసి పేషెంటుని స్ట్రెచరు మీద లోపలకు తీసుకెళ్లారు. పేషెంటుతో పాటు వ్యాను నుండి దిగిన రాజారావు - జానకి తమకెదురుగా నున్న హాస్పిటల్ బిల్డింగును చూసి ఆశ్చర్యపోయారు.

"ఇది హాస్పిటలా? ఫైవ్ స్టార్ హోటలా?" అనడిగింది జానకి.

"జానకి! డబ్బు వసూలు చేయడంలో ఆ రెండింటికీ పెద్ద తేడా లేదులే!" అన్నాడు రాజారావు.

"కానీ! మనం తట్టుకోగలమా?" అంది జానకి సందేహంగా.

"తప్పదు జానకీ! అమ్మ కోలుకోవాలంటే ఇటువంటి హాస్పిటల్‌లోనే చేర్చాలి! ఈ ఊళ్లోకల్లా ఇదే మంచి హాస్పిటల్. ఇక్కడ డాక్టర్లు పేషెంటుని చాలా శ్రద్ధగా చూస్తారుట. అమ్మకి హార్ట్ అటాక్ వచ్చింది. వెంటనే కోలుకోవాలంటే ఇటువంటి హాస్పిటల్లో చేర్చక తప్పదు. డబ్బు గురించి ఆలోచిస్తే ఎలా? నాకు అమ్మ ప్రాణం ముఖ్యం!" అన్నాడు రాజారావు.

తను అన్నమాటకు భర్తకు కోపం వచ్చిందేమో అనుకుంది జానకి!

రాజారావు - జానకి ఇద్దరూ స్కూలు టీచర్లు. వాళ్ల ఒక్కగానొక్క కొడుకు కాన్వెంటులో ఆరోక్లాసు చదువుతున్నాడు. భార్యాభర్తలిద్దరూ ఉదయమే స్కూళ్లకు వెళ్లి సాయంత్రం తిరిగొస్తారు. ఇంట్లో రాజారావు తల్లి రాధమ్మ ఒక్కత్తె వుంటుంది. ఆవిడకు దాదాపు అరవై ఏళ్లుంటాయి. రాజారావుకు చిన్నప్పుడే తండ్రి చనిపోతే బంధువుల పంచన చేరకుండా రాధమ్మ తానొక్కతే అతికష్టం మీద కొడుకుని పెంచి - చదివించి ప్రయోజకుడిని చేసింది. కొడుకు ఉద్యోగస్తుడైనాడని తెల్సిన రోజున తన కష్టం ఫలించిందని ఆవిడ ఎంతో సంతోషించింది.

రాజారావుకు తల్లి అంటే ఆరో ప్రాణం. తన కోసం జీవితంలో ఎంతో సుఖాన్ని త్యాగం చేసిందని - తల్లి తినీ తినక డబ్బు కూడబెట్టి తనని చదివించిందని అటువంటి తల్లిని జీవితాంతం సుఖంగా ఉండేట్లు చూడాలన్న ధ్యేయంతో రాజారావు తనకి ఉద్యోగం రాగానే తల్లిని తన దగ్గరకు తెచ్చుకున్నాడు. తల్లికి నచ్చిన అమ్మాయినే పెళ్లి చేసుకున్నాడు. ఇద్దరూ ఉద్యోగాలు చేసుకుంటున్నారు. హాయిగా సాగిపోతోంది జీవితం. రాధమ్మ కూడా క్షణం ఖాళీగా కూర్చోదు. ఏదో ఒక పని చేస్తూనే ఉంటుంది. కోడలు ఉద్యోగస్తురాలని ఇంటా - బయటా చేసుకోలేదని రాధమ్మ ఇంటిపనంతా తనే చేస్తుంది. వాళ్లిద్దరూ చూసేవాళ్లకు అత్తాకోడళ్లలా కాకుండా తల్లీ బిడ్డల్లా ఉంటారు.

రాధమ్మకి ఒక్కటే కోరిక. 'స్వంత ఇల్లు ఉండాలని కొడుకుతో తరచూ అనేది. "పెళ్లి చేసుకున్నంత మాత్రాన చాలదురా. మనిషి గృహస్తు అనిపించుకోవాలంటా. స్వంత ఇల్లు ఉండాలి. మీరిద్దరూ ఉద్యోగాలు చేస్తున్నారు. అప్పుచేసైనా ఇల్లు కట్టండి. ఒకరి జీతం అప్పుకు పోయినా మరొకళ్ల జీతంతో పొదుపుగా గడుపుకోవచ్చు. నా ఓపిక వున్నంతవరకూ నేనూ సహాయం చేస్తాను"

అంటూ కొడుకుని ఇల్లు కట్టుకోడానికి ప్రోత్సహించింది.

"స్థలం కొనడానికైనా డబ్బుండాలిగా!" అన్నాడు రాజారావు. దానికి రాధమ్మ "స్వంత ఇంటికోసం నేను పొదుపు చేసి కూడబెట్టిన డబ్బు కొంత వుంది. అదీకాక పల్లెటూళ్లో చిన్న పెంకుటిల్లు వుందిగా. అది అమ్మెయ్!" అంటూ సలహా ఇచ్చింది. తల్లి ఇంటికోసం పడుతున్న తాపత్రయాన్ని గమనించి ఎలాగైనా ఆమె కోరిక తీర్చాలనుకున్నాడు రాజారావు - అనుకోకుండా మంచి స్థలం అమ్మకానికి రాగా తల్లి ఇచ్చిన డబ్బుతో స్థలం కొన్నాడు. దానిలో ఇల్లు కట్టాలనుకుంటుండగా - అనుకోకుండా - తల్లికిలా జరిగింది.

"ఏమిటండీ! ఇక్కడే నిలబడ్డారు లోపలికెడదాం రండి!" అంటూ జానకి రాజారావు చేతిని పట్టుకుంది. రాజారావు భార్య మాటలకు ఆలోచనా స్రవంతి నుండి బయటపడి -

"పద వెడదాం!" అంటూ మెట్లెక్కి హాల్లోకి వెళ్లాడు. హాలు ఎంతో విశాలంగా ఉంది. నేల-గోడలు అద్దాల్లా మెరిసిపోతున్నాయి. ఇటువంటి చోట మనిషికి ఏ రోగమొచ్చినా క్షణంలో నయమైపోతుంది అన్పించింది రాజారావుకు. హాల్లో వున్న కుర్చీల్లో అక్కడక్కడా మనుషులు కూర్చుని వున్నారు. రాజారావు - జానకి ఒక ప్రక్కగా కూర్చున్నారు.

ఇంతలో లోపలినుండి ఒక వ్యక్తి వచ్చాడు. 'ఇప్పుడొచ్చిన పేషెంటు తాలూకు మనుషులు మీరేనా? అక్కడికెళ్లి కార్డు రాయించుకోండి!" అన్నాడు ఒక మూలగా వున్న టేబిల్ చూపిస్తూ!

రాజారావు లేచి వెళ్లాడు. ఆ టేబిల్ వెనక ఇద్దరమ్మాయిలు వున్నారు. రాజారావుని చూస్తూ -

"పేషెంటు వివరాలు చెప్పండి!" అంది ఒకమ్మాయి. రాజారావు తల్లి వివరాలు చెప్పాడు.

"ముందు అయిదువేలు కట్టండి! కార్డు ఇస్తాను!" అందామ్మాయి రాజారావు జేబులు వెతికాడు. ఇంట్లో అయిదువేలు మాత్రమే వుంటే అవసరానికి ఉపయోగిస్తుందని జేబులో వేసుకొచ్చాడు. ఆ డబ్బు తీసి ఆ అమ్మాయి ముందుంచాడు. ఆ అమ్మాయి కార్డు ఇచ్చింది.


"వెళ్లి అక్కడ కూర్చోండి! అవసరమైతే పిలుస్తాం!" అంది మరొక అమ్మాయి.

రాజారావు కార్డు పుచ్చుకుని వచ్చి "జానకీ! ఇంట్లో వున్న అయిదువేలు తెచ్చాను. అవి కట్టించుకుని ఈ కార్డిచ్చింది! ఇంకా డబ్బు అవసరం అవుతుందేమో! నేను ఎవరినైనా అడిగి తెస్తాను!" అంటూ బయటికెళ్లాడు.

## బాయ్‌ఫ్రెండ్స్ రిలీఫ్!

**ప్రీతిజింతా :** బాయ్ ఫ్రెండ్స్‌ని నేను చాలా గౌరవిస్తాను. ఎంతో ఆప్యాయంగా మాట్లాడతారు. ఆత్మీయంగా మసలుకుంటారు. కొన్ని సందర్భాలలో 'మాట' బతికిస్తుంది. 'మాట' బ్రతుకునిస్తుంది. నేను ఈరోజు బిజీగా ఉన్నానంటే బాయ్స్‌తో కాలక్షేపమే! హాయిగా కోరుకున్న జీవితాన్ని ఎంజాయ్ చేయడానికి తోడుగా ఒక బాయ్‌ఫ్రెండ్ కావాలి! బాయ్‌ఫ్రెండ్ అనగానే అక్రమసంబంధం అంటగట్టేస్తారు. (ఖర్మ!)

**ఐశ్వర్యరాయ్ :** బాయ్‌ఫ్రెండ్స్‌లో కనిపించనిది అసూయ. మన అందం గురించి మనకన్నా ఎక్కువ బాయ్‌ఫ్రెండ్స్‌కే తెలుసు. అలాగే మనం ఎలావుంటే ఇంకా అందంగా ఉంటామో అనే విషయం కూడా బాయ్‌ఫ్రెండ్స్‌కే తెలుస్తుంది. నేను 'బాయ్‌ఫ్రెండ్స్'ని నమ్ముతాను. వాళ్ళు ఎంతవరకు సహాయపడతారో తెలీదు గాని ద్రోహం మాత్రం చెయ్యరు. ఒకవేళ ద్రోహం జరిగితే అది స్వయంకృతం! నిజానికి బాయ్ ఫ్రెండ్సే పెద్ద రిలీఫ్!



జానకి ఒక్కత్తె కూర్చుంది. వాచీ చూసుకుంది. టైము నాలుగ్గంటలయింది. గంట క్రితం తను స్కూల్లో వుండగా రాజారావు కంగారుగా వచ్చి "జానకీ! ప్రక్కింటి వాళ్లు ఫోను చేశారు! అమ్మ పడిపోయిందిట. త్వరగా రా" అన్నాడు! జానకి హెడ్మాష్టరుతో చెప్పి వెంటనే భర్తతో బయలుదేరింది. ఇంటికొచ్చేసరికి రాధమ్మ మంచం మీద పడుకుని వుంది! బాగా ఆయాసపడుతోంది. మూలుగుతోంది. కాళ్లు చేతులు చల్లగా వున్నాయి. రాజారావు అంబులెన్సుకి ఫోను చేయడానికి వెళ్లాడు.

జానకిని చూసి పనిపిల్ల చెప్తోంది.

"నేనిప్పుడే వచ్చానమ్మా. అమ్మగారే తలుపు తీశారు. అప్పుడే ఏదోలా వున్నారు. నేను దొడ్లో పని చేసుకుంటుండగా చప్పుడు విన్పించింది. తిరిగి చూసేసరికి అమ్మగారు పడిపోయి వున్నారు. నేను భయపడుతూ పక్కవాళ్లని పిలుచుకొచ్చా...ఇంతలో మీరొచ్చారు!"

అంబులెన్సు రాగానే దానిలోకి ఎక్కించి ఈ హాస్పిటల్‌కి తీసుకొచ్చారు... 'డబ్బు ఖర్చయినా ఫర్వాలేదు. అత్తగారు బాగుంటే చాలు!' అనుకుంటూ దేవుడిని ప్రార్థిస్తూ కూర్చుంది జానకి.

ఇంతలో లోపలినుండి ఒక నర్సు వచ్చి

"పేషెంటు రాధమ్మ తాలూకు వాళ్లెవరండీ!" అనడిగింది.

జానకి లేచి వచ్చింది.

"మీరేనా! ఇవిగో ఈ మందులు కొనుక్కురండి. అర్జంటు!" అంటూ ఒక పెద్ద కాగితం జానకికి ఇచ్చింది.

"ఇన్ని మందులా! షాపు ఎంత దూరమో!" అంది జానకి.

"మీరెక్కడికీ వెళ్లనక్కర్లేదు! ఈ హాస్పిటల్లోనే మందుల షాపు వుంది! ఈ మందులన్నీ అక్కడే దొరుకుతాయి. ఈ హాలు ప్రక్కనే వుంది షాపు!" అని చెప్పి షాపు చూపించి వెళ్లిపోయిందా నర్సు.

"ఇప్పుడు ప్రతి హాస్పిటల్లోనూ మందులషాపుతో సహా అన్ని పరీక్షా కేంద్రాలుంటున్నాయి. అంతేకాదు - క్యాంటీను - ఫ్యాన్సీషాపు. పుస్తకాల షాపుతో సహా అన్నీ వుంటున్నాయి. మరి స్టార్ హాస్పిటల్ అంటే ఈ సౌకర్యాలుండాలి కదా!" అనుకుంటూ జానకి ఆ కాగితం పుచ్చుకుని మెడికల్ షాపుకెళ్లింది!

ఆ చీటీ చూసి చకచకా మందులన్నీ ఇచ్చేశాడు షాపతను. తర్వాత లెక్క వేసి "పదివేలయింది బిల్లు!" అన్నాడు.

అది వినగానే జానకికి గుండె ఆగినట్లయింది.

"పదివేలా? అంత డబ్బు ప్రస్తుతం నా దగ్గర లేదు. ఆయన డబ్బు తీసుకురావడానికి వెళ్లారు. ఇవన్నీ ఒక ప్రక్కగా ఉంచండి. తర్వాత వచ్చి తీసుకుంటాను" అంది జానకి!

మరో అరగంటకి రాజారావు వచ్చాడు. జానకి మందుల గురించి చెప్పి "మొత్తం పదివేలయిందండీ! మందులు అర్జంటుట! డబ్బు వుందా!" అనడిగింది.

"ఆ! ఇద్దరు ముగ్గురు స్నేహితుల్ని అడిగాను. ఇరవై వేలిచ్చారు! తెచ్చాను. రా.. మందులు కొందాం!" అన్నాడు - ఇద్దరూ వెళ్ళి మందులు కొని నర్సుకిచ్చారు.



## లూజ్ కేరక్టరంటే?

అదేం పాపమో.... సినిమాల్లో నటించే హీరోయిన్ల మీద ఎప్పుడూ బురద చల్లుతుంటారు ఎన్నో వృత్తి, వ్యాపారాల్లో మహిళలు ముందంజ వేస్తున్నారు. అలాగే సినీ ఫీల్డులో నటనని వృత్తిగా భావించి చదువుకున్న మహిళలు ముందడుగు వేసి ఒక విధంగా కళా సేవ చేస్తున్నారు. అయితే ఈ కళాసేవకి కళంకాన్ని అంటకట్టడం. అన్యాయం. 'కేరక్టర్' సినిమా వాళ్ళకుండదని కన్‌ఫర్మ్ చేసేస్తారు. అసలు 'కేరక్టర్' అంటే ఏవిటి? అది సినిమా హీరోయిన్స్‌కి వుండదనుకుంటే.... మిగతా వాళ్ళకుంటుందా? గుండె మీద చెయ్యేసుకొని చె ప్పమనండి? అంటూ సూటిగా అడుగుతుంది పూజాభాత్ర.

ఆవిడ విసుక్కుంటూ "ఇంతసేపా! డాక్టరుగారు మమ్మల్ని కోప్పడుతున్నారు!" అంది.

రాజారావు పరిస్థితి వివరించి "సిస్టర్! ఒక్కసారి పేషెంటుని చూడొచ్చా!" అనడిగాడు.

"కొద్దిసేపు వుండండి! డాక్టరుగారితో చెప్పి తీసుకెడతాను!" అంటూ మందులు పుచ్చుకుని లోపలకు వెళ్లింది.

మరో పావుగంట తర్వాత సిస్టర్ వచ్చి "డాక్టరుగారు పర్మిషన్ ఇచ్చారు! రండి పేషెంటుని చూద్దురుగాని!" అంది.

జానకి - రాజారావు ఆమె వెంట లోపలకు వెళ్లారు. లోపల విశాలమైన హాల్లో చిన్న చిన్న గాజు గదులు. ఒక గది దగ్గర ఆగి "ఆవిడే మీ అమ్మగారు" అంది నర్సు.

లోపల ఒళ్ళంతా ట్యూబులతో పడుకుని వుంది రాధమ్మ. శరీరం నిశ్చలంగా వుంది! మందుల ప్రభావంతో నిద్రపోతోందేమో అనుకుంది జానకి.

"ఎప్పుడు స్పృహలోకి వస్తుంది!" అనడిగాడు రాజారావు.

"అవన్నీ డాక్టరుగారు చెప్తారు!" అంటూ వెళ్లిపోయింది నర్సు.

తన బుద్ధెరిగాక తల్లి అలా పడుకోవడం రాజారావు ఎప్పుడూ చూడలేదు. జ్వరమొచ్చినా లేచి తిరగడమే కాని పడుకోవడం ఆవిడ స్వభావానికే విరుద్ధం. అటువంటి అమ్మను అలా గొట్టాలతో - వైర్లతో చూడాల్సిరావడంతో రాజారావుకు దుఃఖం పొంగుకు వచ్చింది. అలాగే తల్లిని చూస్తూ నిలబడ్డాడు. 'అమ్మ మళ్లా ఎప్పటికి లేచి తిరుగుతుందో?' అనుకున్నాడు బాధగా!

ఒక్కసారి డాక్టరుగారితో మాట్లాడితే బాగుణ్ణు. ఆయన ఎక్కడుంటాడో' అనుకుంటుండగా మళ్లా నర్సు వచ్చి -

"డాక్టరుగారు మిమ్మల్ని పిలుస్తున్నారు!" అని చెప్పింది. డాక్టరు ఏం చెప్తాడోనని ఇద్దరూ డాక్ట గదిలోకి వెళ్లారు. నీలం రంగు వేసిన గోడలు - క్రింద ఖరీదైన కార్పెట్. ఆ ఎ.సి. రూములోకి అడుగుపెట్టగానే నరాలు జివ్వుమన్నాయి ఇద్దరికి.

"రండి! రండి! మీరేనా రాధమ్మ తాలూకు మనుషులు!" అనడిగాడు డాక్టరు!

"అవునండీ! ఆవిడ మా అమ్మగారు ఎలా వుందండీ ఆవిడ పరిస్థితి?" ఆత్రంగా అడిగాడు రాజారావు.

డాక్టరు తాపీగా చెప్పాడు "మీ అమ్మగారికి చాలా తీవ్రమైన స్థాయిలో గుండెపోటు వచ్చింది! మేం అన్ని పరీక్షలు చేశాం. ఆవిడ గుండెలోపల రెండు వాల్వులు పనిచేయడం లేదు. ఆవిడకు వెంటనే ఆపరేషను చెయ్యాలి! లేకపోతే ప్రాణానికి ప్రమాదం!" అన్నాడు డాక్టరు.

ఆ మాటలకు రాజారావు కంగారుపడ్డాడు.

"ఆపరేషను చెయ్యండి డాక్టర్! ఎలాగైనా మా అమ్మను బ్రతికించండి!" అన్నాడు రాజారావు ప్రాధేయపడుతూ.

"ఆ! చేస్తాం! కానీ ఆపరేషనుకు రెండు లక్షలవుతుంది!" అన్నాడు డాక్టరు ఎంతో నెమ్మదిగా.

రాజారావు అదిరిపడ్డాడు.

"రెండు లక్షలా?"

"అవునండీ! ఇటువంటి ఆపరేషన్లు చాలా ఖరీదుతో కూడుకొన్నవి. మిగతా హాస్పిటల్స్‌లో ఇదే ఆపరేషనుకు నాలుగు లక్షలు పుచ్చుకుంటారు. మేము ఇటువంటి వైద్యం అందరికీ అందుబాటులో వుండాలని రేట్లు బాగా తగ్గించాం! ఇందులో మాకొచ్చేదేం లేదు. ఆ గుండె వాల్వులు అతి ఖరీదైనవి వేస్తాం. నేను వాటి ఖరీదు మాత్రమే చెప్పాను. మీ అమ్మగారికి వీలైనంత త్వరలో - అంటే - ఈ రాత్రికే ఆపరేషను చెయ్యడం చాలా మంచిది! ఆలస్యం చేసిన కొద్దీ ప్రాణానికి ముప్పు!" అన్నాడు డాక్టరు!

"డబ్బు వెంటనే ఇవ్వాలా?" అనడిగాడు రాజారావు దీనంగా.

"ఆ.... వాల్వులు కొనాలిగదా!"


"డాక్టరుగారూ! ఇప్పటికిప్పుడు రెండు లక్షలంటే ఎలాగండీ!"

రాజారావుకు కంగారుగా ఉంది. ఏం చేయాలో తెలీని స్థితిలో ఒళ్లంతా చెమటలు పట్టసాగింది!

"మీకు కష్టమే అనుకోండి! కానీ ఏం చేస్తాం! అవతల ఆపరేషను చాలా అవసరం. ఆవిడ బ్రతకాలంటే ఆపరేషను చేయక తప్పదు! ఆలస్యం అయినకొద్దీ ఆపరేషను చేసినా ప్రయోజనం వుండదు. సరే! మీరింతగా బాధపడుతున్నారు కాబట్టి కొంత తగ్గిస్తాను.

## నల్లకోటు ఆశ!

కోడి రామకృష్ణ కాలేజీ రోజుల్లో మంచి నటుడు. తనదైన సమయస్ఫూర్తితో అందర్నీ మెప్పించే నటుడు. సుడిగుండాలు చిత్రం విడుదల అయిన తరువాత చాలామంది 'చక్రవర్తి' పాత్ర అక్కినేని కోర్టు సీనుని ఏకపాత్రాభినయం చేసి నటించేవారు. ముఖ్యంగా ఆ కోర్టు సీనులో అక్కినేని ఆర్గ్యుమెంట్స్ అన్నీ మాస్టర్ చేశాడు రామకృష్ణ. ఆ సీరియస్ నెస్ - డిక్షన్ చాలా గొప్పగా వుంటుంది. అయితే కోడి ఆశను ఎలా పసిగట్టాడో దర్శకుడు విక్కీ 'ఖాకీ చొక్కా' చిత్రంలో నల్లకోటు తగిలించి.... టాలెంట్‌ని ఉపయోగించుకున్నాడు. రామకృష్ణకి కూడా నల్లకోటు ఆశ తీరింది.



లక్షన్నర ఏర్పాటు చేయండి. అంతకంటె తగ్గించలేను. మీరెంత త్వరగా డబ్బు సిద్ధం చేస్తే అంత త్వరగా ఆవిడకు ఆపరేషను జరుగుతుంది. ఆవిడ ప్రాణాలతో బయటపడుతుంది! అంతా మీ చేతుల్లోనే వుంది! ఇక వెళ్లండి!" అని బెల్ కొట్టాడు.

నర్సు లోపలికొచ్చింది.

"ఇ.సి.జి. మిషను తీసుకురా!" అంటూ డాక్టరు లేచాడు. రాజారావు-జానకి బయటికి వచ్చారు.

"జానకీ! ఇప్పటికిప్పుడు లక్షన్నర ఎక్కడ దొరుకుతుంది? ఎవరిస్తారు! నేనెలా తేగలను? అమ్మని ఎలా బ్రతికించుకోగలను!" అంటూ రెండు చేతుల్తో ముఖం కప్పుకున్నాడు.

ఏం చేయాలో తోచక అతని మెదడంతా శూన్యమైపోయింది. ఇటుప్రక్క తన ప్రియమైన తల్లి! అవతల కేవలం నిముషాల వ్యవధిలో లక్షన్నర సమకూర్చుకోవాలి! ఎలా? ఎక్కడికెళ్లాలి?"

రాజారావు ఆవేదన పడసాగాడు.

భర్త బాధని గమనించిన జానకి! భర్త భుజంమీద చెయ్యివేసి "ఏం కంగారు పడకండి! మీ స్కూలు సెక్రెట్రీ రావుగారు మనం ఇల్లు కట్టుకోడానికి ఎంత డబ్బయినా ఇస్తానన్నారు గుర్తుందా! ఎప్పుడడిగినా క్షణాల్లో సమకూరుస్తానన్నారు కదా! ఇల్లు సంగతి తర్వాత చూద్దాం! ప్రస్తుతం ఈ గండం గడిచేలా చూడండి! ఎంత వడ్డీ అయినా ఫర్వాలేదు! ఆయన దగ్గర లక్షన్నర తీసుకురండి! ఇంకా అవసరమైతే ఇది అమ్మెయ్యండి! మళ్లా తర్వాత డబ్బున్నప్పుడు కొనుక్కోవచ్చు!" అంటూ జానకి తన మెడలో నున్న రెండు పేటల గొలుసు తీసి భర్తకు ఇచ్చింది.

రాజారావు మాట్లాడకుండా తీసుకున్నాడు. మెదడు ఆలోచనా శక్తిని కోల్పోయింది! మనసంతా తల్లిని బ్రతికించుకోవాలనే ఆరాటంతో నిండిపోయి ఉంది. ఇతర విషయాలేమీ పట్టించుకోలేని స్థితిలో వున్నాడు. జానకి ఇచ్చిన గొలుసు తీసుకున్నాడు! జానకి చెప్పిన విధంగా రావుగారిని అప్పు అడగడానికి బయటికి పరుగెట్టాడు.

జానకి ఒంటరిగా కూర్చుని వుంది!

నర్సు జానకి దగ్గరకు వచ్చింది!

"ఏంటమ్మా ఒక్కదానివే కూర్చున్నావ్! ఆయనేరీ? డబ్బు కోసం వెళ్లారా?" అనడిగింది.

"అవునండీ! మాలాటివాళ్లకు అప్పటికప్పుడు లక్షలు కావాలంటే ఎలా దొరుకుతాయి. అప్పు అడగడానికి తెలిసినవాళ్ల దగ్గరకు వెళ్లారు!"


"నీ గొలుసు కూడా ఇచ్చావా?"

బోసిగా ఉన్న జానకి మెడ వేపు చూస్తూ అడిగింది.

"అవునండీ! బంగారం కంటె మనిషి ముఖ్యం కదా!" అని సిస్టర్! మీరేమిటో?" అనడిగింది

## తన అందమే తన శత్రువు

'రోజా' సినిమాలో హాండ్సమ్ హీరోగా పరిచయమైన అరవింద్ స్వామి. ఒకేసారి తెలుగు, తమిళం, హిందీ సినిమాల్లో బిజీ అయ్యాడు. అయితే నటుడిగా ఎంత బిజీ అయ్యాడో.... హాండ్సమ్ హీరోగా అరవింద్ అంతే బిజీ అయ్యాడు. నలుగురు హీరోయిన్ల నోళ్ళలో పడ్డాడు... ఆఖరికి 'శ్రీ' కూడా పెళ్ళి చేసుకోబోతుందని వదంతులు వ్యాపించాయి. లేదు లేదు... మధుబాల అన్నారు. కాదు.... కాదు... మనీషా అన్నారు. చివరికి ఎవరికీ కాకుండా ఏమీ కాకుండా పోయాడు అరవింద్ స్వామి. ఈ ఫోజు చూస్తుంటే మీకెలా అన్పిస్తుంది. కుక్క పిల్లలకున్న విశ్వాసం ఆడపిల్లలకుండదు! అన్నట్టు లేదూ?



జానకి-

"పారిజాతం!"

"చక్కని పేరు! మీరు కూడా పేరులానే చక్కగా వున్నారు!"

సిస్టర్ నవ్వుతూ .... "థాంక్స్" అంది.

"సిస్టర్! మా అత్తగారికేం కాదుగదా! ఆపరేషనుకు కొంచెం ఆలస్యమైనా ఫర్వాలేదా! ఆవిడ బ్రతకాలి సిస్టర్! ఆవిడకేమైనా అయితే ఆయన తట్టుకోలేరు! పిచ్చివాళ్లయిపోతారు" అంది జానకి దుఃఖంతో.

సిస్టర్ మాట్లాడకుండా లోపలకు వెళ్లింది. పేషెంటు విషయం డాక్టరుతో చెప్పాలనుకుంటుండగా డాక్టర్ అన్నాడు.

"నర్స్! హార్టు పేషెంటు తాలూకు మనిషి డబ్బు తీసుకురావడానికి వెళ్లాడా?"

"ఆ! వెళ్లాడు సార్! ఇంకొద్దిసేపట్లో వచ్చెయ్యొచ్చు!"

"అయితే ఆపరేషనుకు ఏర్పాట్లు చేద్దాం! ఆవిడ చనిపోయి అప్పుడే అరగంటయింది! ఇక ఆలస్యం చేయడం మంచిది కాదు!" అన్నాడు.

నర్సు తెల్లబోయింది.

"పేషెంటు చనిపోయిందా? మరి ఇంక ఆపరేషను ఎందుకు డాక్టర్!" అంది ఆయోమయంగా!

డాక్టరు ఫెళ్లున నవ్వాడు.

"నర్స్! నువ్వీ హాస్పిటల్లో క్రొత్తగా చేరావు. అందుకే ఇక్కడి సంప్రదాయం నీకు తెలీదు. ఈ హాస్పిటల్లో ఎవరు చేరినా వారికి అవసరమున్నా - లేకపోయినా ఆపరేషను చేస్తాం! ఫీజు వసూలు చేస్తాం. ఒకవేళ పేషెంటు ఇక్కడికి రాగానే చనిపోతుందనుకో. ఆ శవానికైనా ఆపరేషను చేసి - ఆపరేషను టేబిల్ మీద చనిపోయిందని చెప్తాం! మన డబ్బు మన చేతుల్లో పడుతుందికదా! మనకు లక్షలూ వస్తాయి! రిస్కూ వుండదు. మిగతా డాక్టర్లకు ఫోన్లు చేశాను! వచ్చేస్తారు! ఆపరేషనుకు అంతా సిద్ధం చేయమని డాక్టరు నీరజకు చెప్పాను. అతను డబ్బు తీసుకురాగానే నా దగ్గరకు పంపించు!" అంటూ లేచాడు డాక్టరు.

"అలాగే" అని బయటికి వచ్చేసింది నర్సు.

డాక్టరు మాటలు వింటుంటే తల గిర్రున తిరుగుతున్నట్లయింది! ఇది హాస్పిటల్ కాదు యమకూపం! ఇక్కడున్న వాళ్లు డాక్టర్లు కారు... వీళ్లందరూ డబ్బుకోసం మనుషుల్ని పీక్కుతినే రాక్షసులు. ఎంత అన్యాయం జరుగుతోంది. నాగరికత ముసుగులో ఎన్ని దుర్మార్గాలు జరుగుతున్నాయి! ప్రాణం పోయాల్సిన డాక్టర్లే ప్రాణం లేని శవాలతో డబ్బు కోసం ఆడుకుంటున్నారు. శవానికి ఆపరేషను చేసి డబ్బు గుంజడం ఎంత నీచం! వీళ్లకు డబ్బు తప్ప ఇంకేం కనబడదా! మానవత్వం నశించిపోతోందా? మనిషి చదువు విజ్ఞానం నేరుస్తున్నాడు కానీ ఆ విజ్ఞానాన్ని స్వార్థానికి వాడుకుని అమాయకుల్ని మోసం చేస్తున్నాడు. పాపం! వాళ్లు డబ్బు కోసం ఎంత కష్టపడుతున్నారు? పేదవాళ్లు రక్తాన్ని రూపాయలుగా మార్చి అందిస్తోంటే వీళ్లు మేడలు కడుతున్నారు. ఈ దారుణాన్ని అడ్డుకోవాల్సిందే? తనేమైనా ఫర్వాలేదు. ఈ అన్యాయాన్ని ఆపాలి! ఇటువంటి విషయాల్లో ఒక్కరికైనా గట్టిగా బుద్ధి చెప్తే ఇంకెవరూ ఇటువంటి ఘోరాలు చేయకుండా వుంటారు" అనుకుంటూ డబ్బుతో లోపలికొస్తున్న రాజారావుకు గబగబా ఎదురెళ్లింది అసలు విషయం చెప్పాలని నర్సు పారిజాతం! ❋